# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 26, జులై 2023 | 8 పేజీలు


## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



2 లో..

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*
జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులపై లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎగువ ప్రాంతాలతో పాటు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద పరిస్థితులు ఏర్పడనున్నాయని, ఈ నేపథ్యంలో లో తట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



యమ పాశంలా వేలాడుతున్న విద్యుత్ వైర్లు

కర్రలతో ప్రమాదాన్ని అదుపు చేస్తున్న స్థానికులు

వివరాలు 2 లో..

## కర్ర విరిగిందా.. ప్రాణాలు గోవిందా..!

**- ప్రజల ప్రాణాలపై పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు**

*కుభీర్, ప్రభాతవార్త :*
మండల కేంద్రమైన కుభీర్‌లో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు విద్యుత్ వ్యవస్థపై పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఎస్సీ కాలనీకు వెళ్లే విద్యుత్ లైన్ వైర్లు ఇండ్లపై నుంచి వెళ్తున్నాయి. గత కొన్ని నెలలుగా ఇండ్లపై నుంచి వెళ్తున్న వైర్లు ఇండ్లకు తగిలేలా వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. ఈ విషయం సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పిన స్పందించకపోవడంతో చేసేదేమీ లేక ఇండ్లపై వేలాడుతున్న విద్యుత్ వైర్లను స్థాని కులు కర్రలతో పైకి లేపి ఉం చారు.



## రైతుల ఆశలపై నీళ్లు చల్లిన... వరుణుడు

- పత్తి, సోయ కంది చేళ్ళు నీటమునిగాయి వరి పొలాల్లో ఇసుక మేటలు వేసాయి
- ఒక ఎకరాకి 30వేల వరకు నష్టం., నష్టాన్ని అంచనా వేస్తున్న ప్రభుత్వ అధికారులు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*
ప్రకృతి ప్రకోపం రైతన్నను ఆగం చేసింది. ఆరుగాలం కష్టంచిన రైతు శ్రమ వర్షార్పణమైంది. రైతు కంట కన్నీరే మిగిలింది. ఋతుపవనాల ఆలస్యం వల్ల ముందుగా విత్తిన గింజలు భానుడి ప్రతాపానికి మొలకెత్తకుండా పోయాయి. రెండవసారి వేసిన పంట భారీ వర్షాలు ధ్వంసం చేశాయి. వరిపోలాల్లో ఇసుక మేటలు వేసి వ్యవసాయానికి పనికి రాకుండా పోయాయి. పెన్‌గంగాకు ఇరువైపుల ఉన్న తెలంగాణ, మహారాష్ట్ర రైతులు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. అప్పులు తెచ్చి పంట వేసిన కౌలు రైతులు లభోదిభోమంటున్నారు.పంటలు నష్టపోయి అప్పులు తీర్చే పరిస్థితి కూడా లేకుండా ఎలా బ్రతకాలో కూడా అర్థం కాని స్థితిలో దీనంగా ఉంది వారి పరిస్థితి కర్షకునికి కొలుకోలేని దెబ్బ తగిలింది.



కర్షకునికి శాపంగా మారిన పెన్‌గంగా

2లో...

## గడ్డెన్నవాగు ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్



గడ్డెన్నవాగు ప్రాజెక్టును పరిశీలిస్తున్న కలెక్టర్ వరుణ్‌రెడ్డి

2లో...

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
భైంసా మండలంలోని పలు గ్రామాలను, గడ్డెన్నవాగు ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మంగళవారం సందర్శించి అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మొత్తం నీటిమట్టం 1.852 టిఎంసిలు కాగా ప్రస్తుతం 1.574 టిఎంసిలు ఉందని, 6500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని, మొత్తం 8 గేట్లు కాగా ఒక గేటు ద్వారా 8450 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతీ మంగళవారం నిర్వహించే డ్రై డే సందర్భంగా భైంసా మండలంలోని డ్రై డేలో భాగంగా ఖత్గాం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించి గ్రామంలోని నర్సరీలో మొక్కలను, డంపింగ్‌యార్డును పరిశీలించారు. కలెక్టర్ గ్రామ వీధుల్లో పర్యటిస్తూ సీజనల్ వ్యాధులు ప్రభలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడా కూడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని న్నారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



2 లో..

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*
పాదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనం సమావేశ మందిరంలో డీఆర్ఓ రాజేశ్వర్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాఉడతూ జిల్లాలో 18 సంవత్సరాలు వయు నిండిన ప్రతీ ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని ఆదివాసి గ్రామాల ప్రజలు, పీటిజి ప్రజలు మహిళలు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు అందరూ తమ ఓటు నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

# రైతుల ఆశలపై నీళ్లు చల్లిన వరుణుడు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** ప్రకృతి ప్రకోపం రైతన్నను ఆగం చేసింది. ఆరుగాలం కష్టించిన రైతు శ్రమ వర్షార్పణమైంది. రైతు కంట కన్నీరే మిగిలింది. ఋతుపవనాల ఆలస్యం వల్ల ముందుగా విత్తిన గింజలు భానుడి ప్రతాపానికి మొలకెత్తకుండా పోయాయి. రెండవసారి వేసిన పంట భారీ వర్షాలు ధ్వంసం చేశాయి. వరిపొలాల్లో ఇసుక మేటలు వేసి వ్యవసాయానికి పనికి రాకుండా పోయాయి. పెన్‌గంగాకు ఇరువైపుల ఉన్న తెలంగాణ, మహారాష్ట్ర రైతులు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. అప్పులు తెచ్చి పంట వేసిన కౌలు రైతులు లబోదిబోమంటున్నారు. పంటలు నష్టపోయి అప్పులు తీర్చే పరిస్థితి కూడా లేకుండా ఎలా బ్రతకాలో కూడా అర్థం కాని స్థితిలో దీనంగా ఉంది వారి పరిస్థితి కర్షకునికి కోలుకోలేని దెబ్బ తగిలింది.



-జలదిగ్బంధంలో చాలా గ్రామాలు...

వందలాది గ్రామాలు ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. చాలా ఇల్ల గోడలు వరద నీటిలో తడవడం వల్ల కూలిపోయే పరిస్థితికి వచ్చాయి. కొన్ని పూరీగుడిసేలు కూలిపోయాయి. వరదల కారణాంగా రోడ్లు తెగిపోయి రాకపోకలు స్తంభించాయి. చాలా గ్రామాల ప్రజల పరిస్థితి దయనీయంగా ఉంది. కరెంట్ లేక బయటకు వెళ్ళలేని పరిస్థితి, విష పురుగులతో సహవాసం చేయాల్సి వస్తుందని వాపోయిన పరిస్థితి, ఎటు నుంచి ప్రమాదం పొంచి ఉందో తెలియని పరిస్థితిలో చాలా గ్రామాలు ఉన్నాయి. బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా పోయింది. నిత్యావసరాలకు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు.

-ప్రభుత్వం రైతులను, వరద బాధితులను ఆదుకోవాలి...

పంటలు నష్టపోయిన రైతులు, వరదలో చిక్కుకొని ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు, తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. మమ్మల్ని ఆదుకోవాలి, ప్రభుత్వ అధికారులు నష్టపోయిన వారి పంటలను, గ్రామాలను, త్వరలో సర్వే చేసి నివేదికను ప్రభుత్వానికి అందించాలని వారు కోరుతున్నారు.

# కర్ర విరిగిందా..ప్రాణాలు గోవిందా..!!

**- యమపాశంలా వేలాడుతున్న విద్యుత్ వైర్లు**

**- కర్రలతో ప్రమాదాన్ని అదుపు చేస్తున్న స్థానికులు**

**- ప్రజల ప్రాణాలపై పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు**

కుభీర్, ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** మండల కేంద్రమైన కుభీర్‌లో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు విద్యుత్ వ్యవస్థపై పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఎస్సీ కాలనీకు వెళ్లే విద్యుత్ లైన్ వైర్లు ఇండ్లపై నుంచి వెళ్తున్నాయి. గత కొన్ని నెలలుగా ఇండ్లపై నుంచి వెళ్తున్న వైర్లు ఇండ్లకు తగిలేలా వేలాడుతూ ప్రమాద కరంగా మారాయి. ఈ విషయం సంబంధిత అధికారులకు, ప్రజాప్రతి నిధులకు చెప్పిన స్పందించక పోవడంతో చేసేదేమీ లేక ఇండ్లపై వేలాడు తున్న విద్యుత్ వైర్లను స్థానికులు కర్రలతో పైకి లేపి ఉంచారు. అయినా ప్రమాదవశాత్తు కర్ర విరిగితే ప్రమా దం జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అదే విధంగా విద్యుత్ స్థంభాలు కూడా ప్రమాదకరంగా మారాయి. ఏ విద్యుత్ స్థంభాలు కూడా ప్రమాదకరంగా మారాయి. ఏ విద్యుత్ స్తంభం ఎప్పుడు విరిగి పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. స్థానిక ప్రతినిధులు



ఒక్కసారి కూడా వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకున్న దాఖలాలు లేవని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలక్షన్లు వచ్చినప్పుడు మాకు ఓటేస్తే ఇది చేస్తాం అది చేస్తాం అంటూ హామీలు ఇచ్చి వెళ్తున్నారే తప్పా సమస్యలు ఏర్పడినప్పుడు ఏ ఒక్కరు కనిపించరు అని పలువురు స్థానిక ప్రజాప్రతినిధులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యుత్ అధి కారులు స్పందించి విద్యుత్ సమస్యను పరిష్క రించాలని స్థానికులు కోరుతున్నారు.

# గడ్డెన్నవాగు ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** భైంసా మండలంలోని పలు గ్రామాలను, గడ్డెన్నవాగు ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మంగళవారం సందర్శించి అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మొత్తం నీటిమట్టం 1.852 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1.574 టీఎంసీలు ఉందని, 6500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని, మొత్తం 8 గేట్లు కాగా ఒక గేటు ద్వారా 8450 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతీ మంగళవారం నిర్వహించే డ్రై డే సందర్భంగా భైంసా మండలంలోని డ్రై డేలో భాగంగా ఖత్గాం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించి గ్రామంలోని



నర్సరీలో మొక్కలను, డంపింగ్‌యార్డును పరిశీలించారు. కలెక్టర్ గ్రామ వీధుల్లో పర్యటిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడా కూడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని న్నారు. కాలు వలలో చెత్తాచెదారం వేయకుండా శుభ్రంగా ఉంచుకునేల అధికారులు, వైద్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కూలర్లు, టైర్లలో కుండీలలో నీరు నిల్వ ఉండడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచకపోవడం వల్ల దోమలు వస్తాయని, వాటివల్ల అనారోగ్యం బారిన పడతామని వారికి వివరంగా తెలియజేయాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. పల్లె ప్రకృతి, క్రీడా ప్రాంగణాన్ని సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్పీవో శివకృష్ణ, గొబ్బల కృష్ణ, ఎంపీవో మోజమ్, తహసీల్దార్ చంద్రకాంత్ రెడ్డి,



సర్పంచ్ రాజు, కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించడం అభినందనీయం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని ప్రియదర్శినినగర్‌లో గల ఎస్ఆర్ డిజీ స్కూల్‌నందు మంగళవారం విద్యార్థులకు మాక్ పోలింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ హాజరై విద్యార్థులతో కలిసి మాక్ పోలింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మెన్ ఈశ్వర్‌ని పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష మర్యాదపూర్వకంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మెన్ ఈశ్వర్ మాట్లాడుతూ సమాజంలో ఒక ఉన్నతస్థాయిలో ఉండాలంటే విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. సంబంధిత విషయాలపై గ్రూప్ డిస్కర్షన్ చేయాలని, స్థానిక కౌన్సిలర్ ముజాయిద్ చౌస్, దేవిదాస్, పవన్ గౌడ్, రాకేష్, రమేష్, దీప్తి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులపై లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎగువ ప్రాంతాలతో పాటు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద పరిస్థితులు ఏర్పడనున్నాయని, ఈ నేపథ్యంలో లో తట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, అత్యవసర సేవల నిమిత్తం ప్రజల సౌకర్యార్థం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూం నెం. 9490534721, 9640378197 ఏర్పాటు చేయడం జరిగిందని, ఏమైనా అత్యవసర సేవల కొరకు ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని ప్రాణహిత నదితో పాటు పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున అధిక యంత్రాంగం ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతుందని, ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :



పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనం సమావేశ మందిరంలో డీఆర్ఓ రాజేశ్వర్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాలు వయు నిండిన ప్రతీ ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని ఆదివాసి గ్రామాల ప్రజలు, పీటిజీ ప్రజలు మహిళలు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు అందరూ తమ ఓటు నమోదు చేసుకునే



విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ స్థాయి అధికారులకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సహకారం అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల వారు బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించాలని తెలిపారు. ఒకే పోలింగ్ కేంద్రంలో 1300 మంది ఓటర్లు దాటితే సమీపంలోని అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఒకే ఇంటిలో అర్హత కలిగిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని, ఇందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిటీలు, రాజకీయ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

ఆసిఫాబాద్ పెద్దవాగు సమీపంలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అర్చకుడు నాగేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుండి స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

# ప్రాజెక్టు నిర్వహణలోపం పూర్తి బాధ్యత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే



**కడెం, ప్రభాతవార్త :**
కడెం ప్రాజెక్టు మరమ్మత్తులు చేపట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుర్గాభవాని ఆరోపించారు. మంగళవారం కడెం మండల కేంద్రంలోని కడెం ప్రాజెక్టును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె ప్రాజెక్టును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం కడెం ప్రాజెక్టు పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. గత సంవత్సరం వరదలకు కౌంటర్ వెట్లు ధ్వంసం అయి గేట్లలలో సమస్యలు తలెత్తి సంవత్సరకాలం పూర్తయి నేటికి మరమ్మత్తులు పూర్తి కాకపోవడం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. సీఎం కేసీఆర్‌కు కొత్త ప్రాజెక్టుల మీద ఉన్న ఉత్సాహం పాత ప్రాజెక్టుల పట్ల చూపెట్టకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని అన్ని పాత ప్రాజెక్టుల మరమ్మత్తుల పనులు పూర్తిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీని ఒక్కసారి గెలిపించి చూడండి

**- ముధోల్ నియోజకవర్గ ఇంచార్జి మోహన్‌రావు పటేల్**



**కుభీర్, ప్రభాతవార్త :**
రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ది చెప్పేందుకు గాను ఒక్కసారి బీజేపీని గెలిపించి అధికారంలోకి తీసుకురావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముధోల్ నియోజకవర్గ ఇంచాఇర్జ మోహన్‌రావు పటేల్ అన్నారు. మంగళవారం కుభీర్ మండలంలోని బెల్గాం తాండ-1, బెల్గాం తాండ-2, బెల్గాం, దార్‌కుభీర్ గ్రామాల్లో పల్లె పల్లెకు బీజేపీ, గడప గడపకు మోహన్‌రావు పటేల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ధనిక తెలంగాణను సీఎం కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలన్నారు. కేంద్రంపై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రజలంతా గమనిస్తున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కెలండర్ ద్వారా వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యోగిత మల్లేష్, నాయకులు పండిత్ యాదవ్, అజయ్ జాదవ్, మనోజ్, గ్రామస్థాయి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## పాఠశాలల పని వేళలలో మార్పు సరికాదు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల మార్పు చేస్తూ విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు సరికాదని టీఎస్‌యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ స్వామి, వి అశోక్‌లు అన్నారు. ఉదయం 9గంటలకు బదులుగా 9.30గంటలకు ప్రారంభించడం అశాస్త్రీయమన్నారు. పని వేళలు మార్చాలంటే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థులు, తల్లిదండ్రులు తదితర భాగస్వాముల (స్టేక్ హోల్డర్స్) అభిప్రాయాలను సేకరించి నిర్ణయించాల్సి ఉంటుందన్నారు. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన సందర్భంలో ఈ విధంగా చర్చించి నిర్ణయించిన ప్రస్తుత పనివేళలను ఏమాత్రం చర్చ లేకుండానే మార్పు చేయడం విచారకరమన్నారు. ఈమార్పు కొద్ది మంది ఉపాధ్యాయులకు ఉపయోగపడవచ్చునేమో కానీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఏమాత్రం ఉపయోగకరం కాదన్నారు. ఈ నిర్ణయం ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదుపై ప్రభావం చూపుతుందన్నారు. కనుక రాష్ట్ర విద్యాశాఖ పాఠశాలల పనివేళలల మార్పుపై ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



**కడెం, ప్రభాతవార్త :**
కడెం మండలంలోని చిన్న బెల్లాల్ గ్రామానికి చెందిన గన్నె కొమురయ్య అనే రైతుకు చెందిన సుమారు 50 వేల రూపాయల విలువ గల గేదె విద్యుత్ షాక్‌తో మృతిచెందింది. రోజువారీగా తమ గేదె మేత కోసం పొలాలవైపు వెళ్లేసరికి పంట పొలాల్లో విద్యుత్ స్థంభానికి ఏర్పాటుచేసిన సపోర్టు వైర్‌కు విద్యుత్ సరఫరా కావడంతో ఆ వైరుకు తగిలి గేదె అక్కడికక్కడే మృతిచెందినట్లు బాధిత గేదె రైతు కొముకయ్య తెలిపారు. తమకు నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఘటన స్థలాన్ని జూనియర్ లైన్‌మెన్ నర్సయ్య సందర్శించి విద్యుత్ ప్రమాదంతో గేదె మృతిపట్ల పరిశీలించారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ వడ్నం వసుంధర, సూపర్‌వైజర్ గిరి సాయిబాబా**

**- డొడర్న గిరిజన ఆశ్రమ స్కూల్లో వైద్య క్యాంపు**

**కుభీర్, ప్రభాతవార్త :**
సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ వడ్నం వసుంధర, సూపర్‌వైజర్ గిరిసాయిబాబా ఆశ్రమ స్కూల్ సిబ్బందికి సూచించారు. మంగళవారం డొడర్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో కుభీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా డాక్టర్ వడ్నం వసుంధర విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. నీరసంగా ఉన్న విద్యార్థుల రక్త నమూనాలను సేకరించారు. అనంతరం డాక్టర్ వసుంధర మాట్లాడుతూ స్కూల్ పరిసరాల ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారకు. విద్యార్థులు చేతులతో శుభ్రంగా చేసుకున్న తర్వాతనే అన్నం తినాలని అన్నారు. ఏమాత్రం నిరసంగా అనించిన వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని చెప్పారు. సుమారు 50 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ వసుంధర తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**నిర్మల్ వార్త**

## మాజీ మంత్రి రాంచంద్రరెడ్డి కుటుంబానికి రామారావు పటేల్ పరామర్శ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి సి.రామచంద్రరెడ్డి మృతిపట్ల భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పాటిల్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన రామచంద్ర రెడ్డి మృతి వార్త తనను కలచివేసిందని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వారి స్వగృహంలో ఆయన కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసిగా ఆయనతో తనకు ఉన్న అనుసంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రజా రాజకీయ ప్రస్థానంలో ఆయన తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. వీరితోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్యాల సుహాసిని రెడ్డి,(మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్) నగర్ నారాయణరెడ్డి, బద్దం గంగారెడ్డి, కిష్టారెడ్డి, సతీస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వ్యక్తిగత పారిశుద్యంపై విద్యార్థులకు అవగాహన



**సారంగాపూర్, ప్రభాతవార్త :**
మండలంలోని కౌట్ల(బి) గ్రామంలో నేతాజీ పబ్లిక్ స్కూల్ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు పారిశుద్యంపై పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మంగళవారం అవగాహన కల్పించారు. వ్యక్తిగత పారిశుద్యం, విద్యార్థులకు ఖచ్చితంగా పాటించాలని, చుట్టుపక్కల ఇంటిచుట్టూ నీటిని నిలువ ఉండకుండా చూడాలని, లేకపోతే దోమకాటు ద్వారా డెంగ్యూ మలేరియా వ్యాధిబారిన పడవల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణ, అంగన్‌వాడీ టీచర్ అన్నపూర్ణ, ఆశా వర్కర్ చిన్నవ్వ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 27న చలో కలెక్టరేట్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ అభివృద్ధిలో పాల్పంచుకుంటూ గ్రామస్తులకు ఎలాంటి అనారోగ్యం బారిన పడకుండా వాళ్ల ప్రాణాలకు సైతం తెగించి సేవలందిస్తున్న పారిశుద్య కార్మికులు గత 20 రోజలు నుంచి సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకపోవడంతో ఈనెల 27న ఛలో కలెక్టరేట్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న పారిశుధ్య కార్మికులందరూ కూడా పెద్ద ఎత్తున ఈ చలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు.

### ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డును
# చోటు చేసుకున్న శ్రీ హనుమాన్ చాలీసా శ్రీ నిత్య శ్రీనివాస స్వామి



**మంచిర్యాల, ప్రభాతవార్త**

మంచిర్యాలలో హైటెక్ సిటీలో జిహెచ్ఆర్ అపార్ట్మెంట్లో నివసిస్తున్న శ్రీ నిత్య శ్రీనివాస స్వామి శ్రీరామ దీక్షను తీసుకొని గత 108 రోజుల నుండి శ్రీ హనుమాన్ చాలీసా ఇంటింటా పారాయణం చేసి 108వ రోజు 108 సార్లు 108000 సార్లు పారాయణం చేసినందుకు గాను ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ తెలంగాణ స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ మదుపు రాంప్రకాష్ చేతుల మీదుగా మంచిర్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు విజిత్ రావు, మంచిర్యాల బిజెపి అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ రావు, 29వ వార్డు కౌన్సిలర్ శ్రీ చైతన్య సత్యపాల్ రెడ్డిల చే అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వండర్ రికార్డు సంస్థ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మదుపు రాంప్రకాష్ మాట్లాడుతూ నిత్య శ్రీనివాస్ వారి తండ్రి దగ్గర నుండి వంశపారపర్యంగా హనుమాన్ చాలీసా పారాయణం ప్రచారకులుగా 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ విశిష్ట కార్యక్రమాన్ని ఇంటింటా 108 రోజులు నిర్వహించిందుకు గాను ఈ రికార్డును అందజేసి ప్రవంచానికి మార్గదర్శకంగా పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గీత భవన్ చంద్రశేఖర్ శెట్టి, సురభి రవి రామ్మోహన్ రావు, భావన, ఋషి ఉపేందర్, ప్రతాప్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అశోక్, చిటినేని హనుమంతరావు, కాలనీ వాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకుందాం



**మందమర్రి, ప్రభాతవార్త**

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మతోన్మాద శక్తుల నుండి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి ప్రజలందరూ ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమయిందని మూడు వేల సంవత్సరాల పైగా శూద్రులకు, దళితులకు, మహిళలకు విద్య, సంపద లేకుండా మనువాద వ్యవస్థ రాజ్యం చేసిందని ఆయన పేర్కొన్నారు. ధర్మ పేరుతో మనుస్మృతి వంటివి రాసి ప్రజలను మానసికంగా బానిసలను చేసి అణచివేశారు. మనువాద రాజ్యాంగం స్థానంలో ప్రతి మనిషికి ఒకే విలువ కలిగిన భారత రాజ్యాంగం అంబేద్కర్ మహానీయుడి నాయకత్వంలో రూపొందించబడింది. 2014లో అధికారంలోకి వచ్చిన మనువాద పాలకులు ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేశారు. విద్వేష రాజకీయాల మీద ఆధారపడి పాలన సాగిస్తున్నారు. ప్రజలను మతాల పేరిట విభజించి పాలించ చూస్తున్నారు. తాము విదేశాల నుండి తెస్తామన్న 15 లక్షల కోట్ల నల్లధనం తేకపోగా కొన్ని లక్షల కోట్లు మోసం చేసిన గుజరాత్ వ్యాపారస్తులను విదేశాలలో రక్షణ తీసుకుని నివసించే అవకాశం కల్పించారు. తయకు అనుకూలురు అయిన కార్పొరేట్ శక్తులు బ్యాంకులకు చెల్లించాల్సిన లక్షల కోట్ల అప్పులను రద్దు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులను అతి చౌకగా కట్టపెడుతున్నారు. మతోన్మాద, మనువాద శక్తుల నుండి దేశాన్ని రక్షించుకుని జాతీయోద్యమ ఆకాంక్షల సాధన కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలలో భారత్ బాచవో రాష్ట్ర కమిటి మెంబర్ వడ్డేపల్లి మనోహమర్, భారత్ బాచావో మంచిర్యాల జిల్లా కమిటి మెంబర్ సుంక లక్ష్మణ్, కొండిల్ల శ్రీనివాస్, జాగటి పోచం, మందమర్రి పట్టణ లయన్స్ క్లబ్ చైర్మన్ సుదర్శన్, మందమర్రి భారత్ బచావో నాయకులు శనిగారపు కుమార్, మొయ్య రాంబాబు మొదలైన వారు పాల్గొన్నారు.

# పలు గ్రామల్లో పర్యటించిన జిల్లా అధికారులు

**జన్నారం, ప్రభాతవార్త**

జన్నారం మండలంలోని పలు గ్రామల్లో మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ రాహుల్, అసిస్టెంట్ కలెక్టర్ గౌతమి పర్యటించారు. ఇట్టి పర్యటనలో భాగంగా మొదట రేండ్లగూడ గ్రామంలో రోడ్ల వెంబడి నాటిన మొక్కలను పరిశీలించి, తర్వాత స్మశాన వాటికను పరిశీలించారు. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆ తరువాత దేవునిగూడ గ్రామపంచాయతీ హాబిటేషన్ అయిన కొత్తూరుపల్లిలోని ఎంపీపీఎస్ స్కూల్లో నిర్మించిన బయోగ్యాస్ వినియోగాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి, జిల్లా విద్యాధికారి యాదయ్య, ఎంపీపీ సరోజన, రవీంద్రరావు, ఎంపీడీఓ అరుణ రాణి, ఎంఈఓ విజయ్ కుమార్, ఎంపీఓ రమేష్, ఏపీఓ, ఈసి ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఓబిని పట్టణ అధ్యక్షుడికి ఘన సన్మానం



**మంచిర్యాల, ప్రభాతవార్త**

ఇటీవల కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలో భాగంగా మంచిర్యాల పట్టణానికి చెందిన కొత్తపల్లి రమేష్ను కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పట్టణ అధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా, బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేదిక జిల్లా కన్వీనర్ గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడారు. బీసీలు వివిధ పార్టీల్లో ఉన్నత పదవులు అధిరోహించి, ఆ పదవులకే వన్నె తేవాలన్నారు. బిసి సమాజాన్ని అనునిత్యం చైతన్యం చేయాలని ఆయన కోరారు. బీసీ హక్కుల సాధనకు ఇతర బీసీ నాయకులందరూ కృషి చేయాలని కోరారు. బీసీ హక్కుల కాంగ్రెస్ పార్టీ ఓబీసి సెల్ జిల్లా అధ్యక్షులు ఒడ్డె రాజమౌళి, బీసీ సంఘం సీనియర్ నాయకులు గజెల్లి వెంకన్న, రాసమల్ల కుమార్, శ్రీపతి రాములు, కారుకూరి శ్రీనివాస్ ఆరందుల రాజేశం, జంబోజి శ్రీనివాస్, పంపిరి వేణుగోపాల్, నవీన్, రవీందర్, పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## వర్షాకాలం ఉత్పత్తి పెంపొందించడానికి సమీక్ష సమావేశం



**మందమర్రి, ప్రభాతవార్త**

మందమర్రి జియం కార్యాయలంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ ఆపరేషన్ ఎన్.వి.కె. శ్రీనివాస్ అన్ని ఏరియాలలో జనరల్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంటిన్ జన్సీ ప్లాన్ గురించి, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్లలో వర్షాల కారణంగా బొగ్గు తక్కువ ఉత్పత్తి జరుగుతున్న కారణంగా ఉత్పత్తి పెంపొందించడానికి తీసుకోవాలసిన జాగ్రత్తలు, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా థర్మల్ పవర్ ప్లాంట్స్ కి బొగ్గు కొరత ఏర్పడిన దృష్ట్యా నిర్దేశించిన బొగ్గు రవాణాని థర్మల్ పవర్ప్లాంట్కి అందించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు సూచించి అధికారులకు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాస్, కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, ఆర్కే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఎస్కేసిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయ్ ప్రసాద్, సిహెచ్ పి డివైజియం బాలాజి భగవతి మొదలైన వారు పాల్గొన్నారు.

## రక్షణపై అవగాహన కార్యక్రమం

**నస్పూర్, ప్రభాతవార్త**



శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-6 గని కార్మికులకు మంగళవారం రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జియం కే.హెచ్.ఎన్ గుప్తా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఎబిసిడి సేఫ్టీ కల్చర్ గుర్తుంచుకోవాలన్నారు. ఎ అంటే యాటిట్యూడ్, బి అంటే బిహేవియర్, సి అంటే కల్చర్, డి అంటే డిసిప్లేన్ను ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో అలవాటు చేసుకోవాలని, నా భద్రత నా బాధ్యత, నా భద్రతే నా కుటుంబ భద్రత అనే నినాదంతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. గనిలో ఉత్పత్తి ఉత్పదకతనే కాకుండా ఉద్యోగుల రక్షణ, ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో ప్రతి సంవత్సరం సింగరేణి వ్యాప్తంగా లక్ష్య సాధనలో ముందు ఉంటున్నారని తెలిపారు. ఇంటి నుండే రక్షణ మొదలవ్వాలని, విధులకు ద్విచక్రవాహనంపై వచ్చేటప్పుడు విధిగా శిరస్త్రాణం ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్, ఏజెంట్ ఏవి రెడ్డి, గ్రూప్ ఇంజనీర్ వీరన్న, ఆర్జీ రీజియన్ డిజియం శర్మ, గని మేనేజర్ తిరుపతి, రక్షణాధికారి కే.శ్రీనివాస్, సంక్షేమాధికారి కె.సునీల్ కుమార్, పిట్ ఇంజనీర్ అందె శ్యామ్, ఇంజనీర్ ఆర్.మహేష్, వెంటిలేషన్ ఆఫీసర్ ఆర్.రామ్ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా చేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సిలింగ్

**నస్పూర్, ప్రభాతవార్త**



శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు చేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సిలింగ్ ప్రశాంతంగా జరిగింది. మంగళవారం ప్రగతి స్టేడియం సీఈఆర్ క్లబ్లో చేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్లో 73 మంది ఉద్యోగులు పాల్గొనగా, 33 మంది క్వార్టర్లు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం రఘుకుమార్, డిజియంలు అరవింద్ రావు, రాజేశ్వర్ రావు, సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుండె రావు, సీనియర్ అసిస్టెంట్ లక్కాకుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## చింతగూడలో గ్రామ సభ

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :



వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ ఆత్రం సంజీవ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమ్మరి హరీష్ అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం భారీ వర్షాలు పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పాత ఇండ్లు కూలిపోయే ప్రమాదంలో ఉన్నట్లయితే తక్షణమే గ్రామ పంచాయతీ వారికి తెలియజేయాలని సూచించారు. అనంతరం ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా పరిశుభ్రతను పాటించాలని, వడబోసి చల్లార్చిన నీరు తాగాలని, ఇంటి చుట్టు చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, ఇండ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. వర్షాకాలంలో ఈగలు, దోమల వల్ల మలేరియా, ఫైలేరియా, చికున్‌గున్యా, డెంగ్యూ లాంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, వైద్య సిబ్బంది రాజేశ్వరి, కళ్యాణి, ఆశా కార్యకర్త భారతి, అంగన్‌వాడీ టీచర్లు నికూరె వందన, ఉమాదేవి, ఐకేపి వీఏఓ ఆదె తిరుపతి,గ్రామ కోఆప్షన్ సభ్యులు రావుల రాజయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని స్థానిక పటేల్ గార్డెన్‌లో కాగజ్‌నగర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం అమలు చేస్తు్న్న కుటుంబ భరోసా పథకంపై అవగాహన కల్పించారు. అసోసియేషన్‌లో సభ్యత్వం ఉన్న ఫోటో, వీడియో గ్రాఫర్ మృతిచెందితే ప్రతీ సభ్యుని నుండి కేవలం 10 రూపాయలు వసూలు చేసి మృతుడి కుటుంబానికి 1.50 లక్షల రూపాయలు అందిస్తామని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 66 మందికి ఈ ప్రయోజనం కలిగిందని ,ప్రతీ ఫోటో , వీడియో గ్రాఫర్ సభ్యత్వం ఉండేలా చూడాలని సూచించారు. రానున్న రోజుల్లో యూనియన్ బలోపేతానికి తీసుకోవాల్సి న చర్యలు, నిబంధనల గురించి చర్చించారు. అనంతరం నూతనంగా సభ్యత్వం తీసుకున్న వారికి గుర్తింపు కార్డులు అందించారు. ఈ సమావేశంలో కాగజ్‌నగర్ పట్టణ మరియు మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**-టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్**

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :




జిల్లాలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుద్ రహమాన్ డిమాండ్ చేశారు. మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని సీఎం కేసిఆర్‌కు పోస్టు కార్డు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకం ఉండేదని అనేక సార్లు సీఎం కేసిఆర్ జర్నలిస్టులకు ప్రశంసించారు. కానీ జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇళ్ల స్థలాలు ఇప్పటి వరకు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటి పిలుపు మేరకు దశల వారి ఆందోళనలో భాగంగా మొదటి విడత పోస్టు కార్డుల ద్వారా సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు పోస్టు కార్డులు పంపించడం జరుగుతుందని తెలిపారు. సీఎం కేసిఆర్ స్పందించి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి జర్నలిస్టు హెల్త్ కార్డులు సరిగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అక్రిడిటేషన్ కమిటి మెంబర్ ప్రకాష్‌గౌడ్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తిరుమలచారి, టీయూడబ్ల్యూజే నాయకులు, జర్నలిస్టులు షఫిఉల్లా బేగ్, నౌషద్, నవేజిష్ హాష్మీ, సతీష్‌కుమార్, రతన్, అబ్దుల్ సమీర్, గోపి, అహ్మద్, అమీర్, యూసుఫ్ పాల్గొన్నారు.

## ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ముదిరాజ్ కుమ్రం భీం జిల్లా అధ్యక్షులు సెర్ల మురళీ డిమాండ్ చేశారు. మంగళ శారం జిల్లా కేంద్రంలోని స్థానికంగా ఏర్పాటు చేసిన తెలంగాణ ముదిరాజ్ సభలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 45-50 లక్షల జనాభాలో అతిపెద్ద కులంగా ఉన్న ముదిరాజ్ కమ్యూనిటి రాజకీయ ప్రాతినిధ్యం వహించడంలో విస్మరణకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశ్వారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపిపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లుగా కొనసాగిన ముదిరాజులు తెలంగాణ రాష్ట్రంలో ఒక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కి మాత్రమే పరిమితం కావడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు ముదిరాజులకు రాజకీయాల్లో తగి ప్రాతినిధ్యం కల్పించేలా చొరవ చూపాలిన కోరారు. ఈ సమావేశంలో జిల్లాలోని ముదిరాజులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటన దేశానికి అవమానం

కెరమెరి , ప్రభాతవార్త :



కెరమెరి మండలంలోని యూత్ మరియు రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మణిపూర్‌లో ఇద్దరు మహిళలను వివస్త్ర చేసి నగ్నంగా ఊరేగింపుకు నిరసనగా ర్యాలీ నిర్వమించారు. ఈ ర్యాలీలో మండల యూత్ అధ్యక్షుడు కంబాల ధినేష్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగడం దేశానికి సిగ్గుచేటు అని అక్కడ ప్రజల్లో నెలకొన్న అశాంతిని శాంతింప చేయాలని పేర్కొన్నారు. మరియు సీఐటియూ నాయకులు ఆనంద్, వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాలం, జడ్పిటిసి దృపతబాయి, సర్పంచ్ శేశరావులు మాట్లాడుతూ మా ణిపూర్ ఘటనపై ప్రధాన మంత్రి నోరు మెదకపోవడం విడ్డూరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు సుజాయిత్ ఖాన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు కుతుబుద్దీన్, ఉప సర్పంచ్ నిసార్ హైమద్, మండల అధ్యక్షుడు మారుతి, వెంకటేష్, భరత్ భూషన్, మహేష్, జావిద్‌ఖాన్, శ్రీనివాస్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కావడి యాత్ర

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :





మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో కావడి యాత్ర నిర్వహించారు. ఈ యాత్ర కాగజ్‌నగర్ పట్టణంలోని హనుమాన్ ఆలయం నుండి అధిక సంఖ్యలో భక్తులు భక్తి శ్రద్ధలతో శివనామ స్మరణతో బయల్దేరి కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయం వరకు కావడి యాత్ర నిర్వహించారు. ఆలయానికి చురుకున్న కావడి యాత్రకు వేద పండితులు నరహరి శర్మ, ఆలయ అర్చకులు సంతోష్ వర్మ, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, ధర్మకర్తల మండలి సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కావడి యాత్రతో తెచ్చిన వివిధ నగదుల (హిమాలయాలలో గల అమర్నాథ్ నుండి) జలంతో శివాలయంలోని శివమల్లన్న స్వామికి భక్తి శ్రద్ధలతోవేద మంత్రాల మధ్య అభిషేకం చేశారు. కావడి యాత్రగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. క్యూలైన్‌లో వెళ్లి స్వామి వారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు మహా ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలు మార్వాడి సమాజ్ సభ్యులు, ప్రముఖులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోడు భూముల పట్టాల పంపిణి

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషా ట్మకంగా చపట్టిన పోడు భూముల పట్టాల పంపిణి కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ ఎంపీపీ మల్లికార్జున్ ప్రారంభిం చారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆసిఫాబాద్ మండలం రౌటసం ాకపల్లి గ్రామానికి చెందిన రైతులకు పోడు భూముల పట్టాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాల పంపిణి చేస్తామని ఇచ్చిన హామీని నిలబెటుట్కుఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ, వైస్ ఎంపీపీ సుంకరి మంగ, పెట్టయ్య సర్పంచ్ కిష్టయ్య, సర్పంచ్ శంకర్, మిట్ట తిరుపతి, తదితరులు ఉన్నారు.

# ఉచిత కంటి శిబిరాని విశేష స్పందన

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య సర్వీస్ సొసైటి వ్యవస్తాపకులు, బీజేపి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో 20 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 8 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని ఈ సందర్భంగా కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్యపడవద్దని లయన్స్‌క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేపిస్తామని తెలిపారు. ఈ ఉచిత కంటి శిబిరం ప్రతీ మంగళవారం నిర్వహించడం జరుగుతుందని దీనిని నియోజకవర్గంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ వసీ, గోపి పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనపై ఆప్ నాయకుల నిరసన, పోస్టర్ల విడుదల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రివాల్ గత 80 రోజులుగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా మణిపూర్ నినాదంతో దేశ్యాప్తంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ సయ్యద్ హైదర్ ఆద్వర్యంలో నాయకులతో కలిసి మంగళవారం ఆప్ పార్టీ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం అప్రజాస్వామిక నిరంకుశ విధానాల వల్ల మణిపూర్ రాష్ట్రం తగలబడిపోతుందని, అక్కడి ముఖ్యమంత్రి బీరేంద్రసింగ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. మణిపూర్ రాష్ట్రంలో నివసిస్తున్న మైతేయి, కుకీ, నాగ తెగల మధ్యల కోర్టు తీర్పును ఆసరా చేసుకుని అప్రజాస్వామిక శక్తుల అల్లర్లు సృష్టించి విధ్వంసం చేస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో శాంతి భద్రతలు స్థాపించడం కోసం కనీసం చర్యలు




చేపట్టకపోవడం చాలా ఘోరమైన విజయమని అన్నారు. మణిపూర్‌లో ఘోరమైన సంఘటనలు జరుగుతుంటే ప్రధాని మోదీకి మాట్లాడడానికి రెండు నెలల సమయం పట్టిందా అని అన్నారు. సుప్రీంకోర్టు చివాట్లు పెడితే గాని దానిమీద నోరు మెదపలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ టౌన్ కన్వీనర్ ద్యావరశెట్టి రవీంధర్, టౌన్ కో కన్వీనర్ పట్నం సాయికుమార్, మహిళా వింగ్ కన్వీనర్ షబానా బేగం, తిరుమల, సంధ్య, నిర్మల్ మైనార్టీ కన్వీనర్ సోఫి మహమ్మద్, ఇమ్రాన్ అలీషా, టౌన్ యూత్ వింగ్ కన్వీనర్ అఖీఫ్ ఖాన్, నిర్మల్ జిల్లా ఐటి ఇంచార్జి మహమ్మద్ ముసేబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సంబంధిత దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

**- స్పష్టమైన,పారదర్శకమైన ఓటరు జాబితాను తయారు చేయాలి**

**-రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్**





**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**
రాష్ట్రంలో నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల సంబంధించి పారం-6,7,8 ద్వారా అందిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అందిన దరఖాస్తులను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి వివరాలను ఎన్నికల కమీషన్ పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో 2వ సంక్షిప్త ఫోటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2023ను నిస్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, ఆయా మండలాల తహసిల్దార్లు ఓటరు నమోదు మార్పులు సవరణలు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తుల పరిష్కరంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ నెల 27వ తేదీలోగా ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రేషనలైజషన్ సంబంధిత ప్రతిపాదనాలు తయారు చేసి ఈ నెల 27వ తేదీలోగా అందించాలని తెలిపారు. ఓటరు నమోదు జాబితా సవరణలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. టర్నోవర్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్‌లో భాగంగా జిల్లాలో ఓటింగ్ పరిస్థితులను పరిశీలించి కార్యచరణ రూపొందించాలని, గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా తయారు చేయాలని తెలిపారు. ఆగస్టు 26,27 సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరాలలో నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపులు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, జిల్లాలో వయసు అర్హత గల ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులు, 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకోవాలని, ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. శిబిరాలలో ఓటరు జాబితా సంబంధించిన 6,7,8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించి ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి దాసరి వేణు, ఎన్నికల డి.టి శ్రీనివాస్, తహసిల్దార్ పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట డివిజన్‌లో విస్తారంగా వర్షాలు



**నర్సంపేట, జులై 25, ప్రభాతవార్త**
గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణం నర్సంపేట డివిజన్‌లో చెరువులు మత్తళ్లు పడి వాగులు వంకలు ఉంపొంగుతున్నాయి.ఆయా గ్రామాల మధ్య లో లెవల్ కాజ్వేలకు వరద ప్రవాహం పెరగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నర్సంపేట మండలంలో పెద్దచెరువు అయిన మాదన్నపేట చెరువు మత్తడి అధికంగా పోస్తుండటంతో నర్సంపేట సమీపంలో వట్టెవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ ప్రవాహం నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి చెన్నారావుపేట, సమీపంలో ఉన్న లో లెవల్ కాజ్వే పై నుంచి అధిక ప్రవాహం పోవడంతో ఈ ప్రధాన రహదారిగుండా రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని గురిజాల గ్రామ సమీపంలో సైతం లోలెవల్ కాజ్వేపై వరద ప్రవాహం ఉధృతంగా వెళుతుండటంతో గురిజాల గుంటూరుపల్లి,గ్రామాల మధ్య రెండు లోలెవల్ కాజ్వేల మధ్య ఉన్న రహదారి వరద కోతకు గురైందని తక్షణమే స్థానిక ఎమ్మెల్యే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గుంటూరుపల్లి గ్రామ సర్పంచ్ కర్నాటి పర్వతమ్మ కోరారు. ఇదిలా ఉండగా నర్సంపేట, మాదన్నపేట గ్రామాల మధ్య లోలెవల్ కాజ్వేపై ఉధృతి పెరగడంతో ఈ రహదారి గుండా రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక సిఐ పులి రమేష్‌గౌడ్ వరద ప్రవాహాన్ని పరిశీలించి రాకపోకలు నిలిపివేశారు. దీంతో మాదన్నపేట, చంద్రయ్యపల్లి గ్రామాలకు వెళ్లాల్సిన వారు నర్సంపేట నుండి మహేశ్వరం పర్శునాయకతండాల మీదుగా వెళుతున్నారు. వర్ష బీభత్సం వల్ల ఆయా గ్రామాల్లో పాత ఇండ్లు కృంగి పోతున్నాయి.

ఆదిలాబాద్ వార్త

## సిపిని మరాద్యపూర్వకంగా కలిసిన ఏసిపి

**నర్సంపేట, జులై 25, ప్రభాతవార్త**



నర్సంపేట ఏసిపి పుప్పాల తిరుమల్ మంగళవారం వరంగల్ సిపీ రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం విధుల్లో చేరిన ఏసిపి సీపీని కలిసి డివిజన్‌లోని శాంతి భద్రతల పరిస్థితులపై చర్చించారు. ఈ మేరకు సీపీ రంగనాథ్ రాభోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నర్సంపేట డివిజన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సలహాలు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.

## గుండెపోటుతో హెడ్‌కానిస్టేబుల్ మృతి

**ఖానాపురం, జులై 25, ప్రభాతవార్త**



స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మద్దెల సూర్యనారాయణ గుండె పోటుతో మంగళవారం మృతిచెందాడు. ఎలాంటి కల్మషం లేకుండా అందరితో కలుపుగోలుగా ఉంటూ ఇలా గుండెపోటుతో మృతిచెందడం బాదాకరమైన విషయమని ఎస్ఐ తిరుపతి అన్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.కాగా సిపి ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుఫున దహన సంస్కారాల కోసం 20వేల రూపాయలను ఇవ్వడం జరిగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ వెల్ఫేర్ అద్యక్షుడు బి.శోభన్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు నమోదును సమర్ధవంతంగా నిర్వహించాలి



**చెన్నారావుపేట, జులై 25, ప్రభాతవార్త**
ఓటరు నమోదు కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని డిప్యూటి ఎస్వో ఎం. వెంకటరావు అన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంపై డీఎల్‌వోలకు మంగళవారం చెన్నారావుపేటలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. గ్రామాల్లో బూత్‌ల వారిగా బీఎల్‌వోలు నిరంతరం ఈ ప్రక్రియను కొనసగించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్నందున ఓటరు నమోదుకు కొద్ది రోజులే గడువు ఉందన్నారు. దీనిపై మరింత అవగాహన పెంచుకొని ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ మధుసూధన్, బండారి రమేష్, కిరణ్, ఆర్ఐ, స్వామి, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు సంపత్, వెంకన్న, బీఎల్‌వోలు, రాజశేఖర్, శివకోటి, ప్రభాకర్, నర్సింహస్వామి, నరేష్, శ్రీనివాస్, సునిల్, సారంగపాణి, శోభ,పాల్గొన్నారు.

## పురపాలికలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**నర్సంపేట, జులై 25, ప్రభాతవార్త**
వరంగల్ జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నర్సంపేట పట్టణ ప్రజల కొరకై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కమిషనర్ ఎన్.వెంకట్ స్వామి తెలిపారు.24 గంటల పాటు సేవలందించేలా ఇట్టి కంట్రోల్ రూమ్‌ని ఏర్పాటు చేశామని తెలిపారు.మున్సిపల్ పరమైన సమస్యలు మురికి కాలువలు,నీరు నిలిచిపోవడం, వీధి దీపాల సమస్య,చెట్లు విరిగిపడటం,వర్షపు నీరు నిలిచిపోవడం,శిధిలావస్థకు చేరిన గృహాల వివరాలు తెలపడం,పారిశుద్ధ్య సమస్యలు వంటి వాటిపై సత్వరమే స్పందించుటకు ఇట్టి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని మున్సిపల్ పరమైన సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే 7680096875 నెంబర్‌కి కాల్ చేయాలని తెలిపారు.వర్షాల కారణంగా మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గుర్తించి ఆ ఇండ్లలో ఎవరు ఉండకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు చెత్తాచెదారం నిల్వ లేకుండా పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# కేయూ విశ్రాంత ఆచార్యులు గజ్జల రామేశ్వరంను ఆదర్శంగా తీసుకోవాలి

**- కేయూ సైకాలజీ విభాగాధిపతి ప్రొ.వి.రామచంద్రం**

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త :

ప్రకృతి నియామాలకు అనుగుణంగా దేశంలో ప్రకృతి వైద్యశాస్త్ర అభివృద్ధికి 32సంవత్సరాలుగా అహర్నిశలు కృషి చేస్తూ హన్మకొండలో ఆచార్య గజ్జల రామేశ్వరం ప్రకృతి వైద్య గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రకృతి వైద్యపరిశోధన కేంద్రం (నాచురోపతి రీసెర్చ్ సెంటర్)ను ప్రారంభించిన కాకతీయ యూనివర్సిటీ సైకాలజీ విభాగాధిపతి ప్రొ.వి.రామచంద్రం అన్నారు. మంగళవారం కేయూలోని సైకాలజీ డిపార్ట్‌మెంట్‌లో ప్రొ.గజ్జల రామేశ్వరంకు పూలబోకే ఇచ్చి శాలువాతో ఘనగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రొ.వి. రామ



చంద్రం మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోప్రకృతి వైద్యశాస్త్రాభివృద్ధికి విశ్రాంత ఆచార్యులు రామేశ్వరం చేస్తున్న సేవలు పరిశోధనలు ఎంతో గొప్పవని అన్నారు. ప్రకృతిని మనం రక్షిస్తే ఆ ప్రకృతే మనలను రక్షిస్తుందని తెలిపారు. దేశంలో ప్రకృతి వైద్యంపట్ల ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో ఆధునిక వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక పేద గ్రామీణ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రజలందరు అన్నిరకాలుగా శ్రేయస్కరమైన ప్రకృతి వైద్యవిధానాలను అవలంభించడానికి విశ్రాంత ఆచార్యులు రామేశ్వరం పరిశోధనలు ఎంతో ఉపయోగకరమని, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రకృతి వైద్య విధాన నియమాలు అవగాహన చేసుకోవాలని, నేటి పౌరులు ప్రకృతి వైద్యవిధానాలను మరింత లోతుగా అధ్యయనం చేసి తద్వారా వచ్చే ఫలితాలను సమాజానికి ఉపయోగకరంగా అందించాలని కోరారు. కార్యక్రమంలో సైకాలజీ అధ్యాపకులు డాక్టరన మాలతి, పరిశోధక విద్యార్థులు మాదాసి రమేష్, బి.నరసింహరావు, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి మంద భాస్కర్, కేతపాక ప్రసాద్, విద్యార్థులు ఆకాష్, వినయ్, నరేష్, నగేష్, ప్రవీణ్, రాకేష్, హైమ, తేజస్వి, హర్షిని, రోషిని, మానస, మెర్సీ పాల్గొన్నారు.

# చెరువుల్లాంటి ముంపులో తేలుతున్న కాలనీలు



**-మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి**

పరకాల, జులై 25, ప్రభాతవార్త

పురపాలక సంఘం పరిధిలోని కాలానీలు చెరువుల్లాంటి ముంపులో తేలుతున్నాయని బిజెపి పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మంగళవారం పురపాలకలోని ఆంధ్రబ్యాంక్ పరిసర ప్రాంతం, ఎంఆర్‌రెడ్డి కాలేజీ, వికాస్ నగర్, శ్రీనివాస కాలనీ, దామెర చెరువు మత్తడి కాలువ, మమతా నగర్ ప్రాంతాలను పరిశీలించారు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఆయా కాలనీలను సందర్శించి పరిశీలించారు. క్యాంపు కార్యాలయానికే పరిమితమైన ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏదని భిక్షపతి ప్రశ్నించారు. దామెర చెరువు ఆయకట్టు ప్రాంతమంతా కాలనీలుగా మారిందన్నారు. ఆ చెరువు ఉన్న 5 తూములు నాలలను డ్రైనేజీలుగా మార్చినట్లయితే ప్రజలకు అవస్థలు తప్పేవని అన్నారు. కోట్లతో చేపట్టిన మత్తడి నాలా పనులు కూడా అస్తవ్యస్తంగానే ఉన్నాయనీ, దాంతోనే లోతట్టు ప్రాంతాలైన శ్రీనివాస కాలనీ, మమతా నగర్, మాదారం కాలనీలు వరద ముంపులో తేలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తూము నాలాలు మాయమై నివాసాలుగా మారాయన్నారు. పట్టణంలోని పలు కాలనీలో సైడ్ డ్రైనేజీలను పరిశీలించి, సరైన అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కావాలంటే పరకాల పట్టణ అభివృద్ధి కోసం సలహాలు ఇవ్వమంటే తానిస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. సరైన డ్రైనేజీలు లేక వర్షపు నీరు రోడ్ల మీదనే పారుతున్న అదే తమ అభివృద్ధి అని చెప్పుకోవడానికి కనీసం సిగ్గు అనిపించడం లేదా అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాలనీలను సందర్శించి పరకాల రోడ్ల సైడ్ డ్రైనేజీలను సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం భద్రాద్రి అసెంబ్లీ ప్రబారి దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంత్ లాల్, 22వ వార్డు కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి, శక్తి కేంద్ర ఇన్చార్జ్ నాగెల్లి రంజిత్, సాంబరాజు నరేష్, శివ, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గోనెల నరసింహ, బలబద్ర రాజు, మంద రామేశ్వర్ పాల్గొన్నారు.

# మంపు ప్రాంతాల్లో పురపాలకం..!



పరకాల, జులై 25, ప్రభాతవార్త

గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రెగూరి విజయపాల్ రెడ్డి, కమిషనర్ శేషాంజన్ స్వామి, స్థానిక కౌన్సిలర్‌లతో కలిసి మంగళవారం సందర్శించారు. వరద నీరు నిలిచిన ప్రాంతాలతో జెసిబి ద్వారా నీటిని పారద్రోలారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వర్షాలతో ఆందోళన వద్దు, అండగా ఉంటామని, మీకు కష్టం రానివ్వకుండా కాపాడుకుంటామని వర్షాలు తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూసుకుంటున్నామని ధైర్యం చెప్పారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ సూచించిన క్రమంలో పట్టణ వాసులందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రాకూడదని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల కాలనీ వాసులు తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ స్థంభాలు, పురాతనమైన ఇళ్లకు దూరంగా ఉండాలని, అత్యవసరంగా ఏదైనా ప్రమాదాలు పొంచి ఉంటే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం అందించాలని, 24 గంటల పాటు కంట్రోల్ రూం కాల్ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గొర్రె స్రవంతి రాజు, నల్లెల రాణి సదానందం గౌడ్, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, సానిటరీ జవాన్లు, రెస్క్యూ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో మహిళలకు రక్షణ కరువు

**- మహిళల మాన ప్రాణాలను హరించేందుకేనా డబుల్ ఇంజన్ సర్కార్లు..?**

ప్రభాతవార్త– హన్మకొండ:

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పాలనలో దేశంలో మహిళలకు రక్షణ కరువైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు అన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరిగిన అమానుష ఘనటకు వ్యతిరేకంగా సిపిఐ, సిపిఎం జాతీయ సమితిల పిలుపు మేరకు మంగళవారం హనుమకొండలోని కాళోజి జంక్షన్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మణిపూర్ ఘటనలో బాదితులకు సంఘీబావం తెలుపుతూ ప్లకర్డులు ప్రదర్శించి నినాదాలు చేశారు. ఈ నిరసన ద్రపర్శనలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి మహిళకు పేద, బడుగు, బలహీన దళితన గిరిజన వర్గాలపై దాడులు పెరిగాయని అన్నారు.



మణిపూర్ ఘటనపై తక్షణమే అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్ర లక్ష్మణ్, నకీర్త ఓదేలు, కొట్టెపాక రవి, మునిగాల బిక్షపతి, జక్కు రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 24గంటలు కంట్రోల్ రూం అందుబాటులో




రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

వర్షాకాలం దృష్ట్యా, పట్టణంలోని ప్రజలు ప్రమాదం బారిన పడకుండా అపార్ట్‌మెంట్, కమర్షల్ బిల్డింగ్, సెల్లార్స్, లోతట్టు ప్రాంతములో ఉన్న ఇంటి యజమానులు అందరూ వెంటనే వారి సెల్లార్స్‌లో ఉన్న కరెంట్ మీటర్లు, వైర్లు ఏమైనా ఉంటే గ్రౌండ్‌ఫ్లోర్ లేదా మొదటి ఫ్లోర్‌లోకి మార్చాలి అని పురపాలక సంఘం మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా సూచించారు. అలాగే ముందస్తు జాగ్రత్త నిమిత్తం అందరూ ఒక్క నీటి మోటారును అందుబాటులో ఉంచుకోవాలి అని సెల్లార్‌లో నీరు నిండిన వెంటనే మోటారు సాయంతో నీటిని బయటకు పంపిచడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కార్యాలయంలో ప్రజల సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన 24 గంటల కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంటుంది అని అత్యవసర పరిస్థితులోల్ల చరవాణి ద్వారా వినియోగించుకోవచ్చని తెలియజేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్లు: 8309960731, 9848384948 అలాగే మాంసాన్ని విక్రయించే ప్రదేశాల్లో అంటూ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## గనిలో మిస్ ఫైర్ తప్పిన ప్రమాదం

నస్పూర్, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ 1 గనిలో మిస్ ఫైర్ జరిగింది. కోల్ కట్టర్ కార్మికుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు, తోటి కార్మికులు తెలిపిన ఽవివరాల ప్రకారం సోమవారం రాత్రి డ్యూటిలో నోముల సత్తయ్య అనే కోల్‌కట్టర్ కార్మికుడు బి సీమ్ 32 డిప్ 6 లెవల్‌లో హూల్స్ వేస్తుండగా మంగళవారం ఉదయం 4.30 గంటల సమయంలో మిస్ ఫైర్ జరిగిందని సత్తయ్య అప్రమత్తంగా ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు. వెంటనే సత్తయ్యను రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి అక్కడి నుండి కరీంనగర్‌కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి తిరిగి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ప్రమాద విషయం తెలిసిన ఐఎన్టీయూసి లీడర్లు శంకర్ రావు, కలవేణి శ్యామ్, అనిల్ కుమార్‌లు గని మేనేజర్ విజయ్ కుమార్‌ను కలిసి కార్మికుని ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకొని తగిన చికిత్స అందించాలని కోరారు.

## కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో 13విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి మంగళవారం తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కేయూలోని యూనివర్శిటీలోని పరిపాలన భవనం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షంలో తడుస్తు యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్టు అధ్యాపకుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1356మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులు, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జేఏసీ సెక్రటరీ ఆర్ద్రప్రసాద్, జేఏసీ కో చైర్మన్‌జరుపుల చందులాల్, కోకన్వీనర్ డాక్టర్ అనిల్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ నాగయ్య, జేఏసీ టెక్నికల్ ఇన్‌చార్జి డా.ఎం.సంగీత్‌కుమార్, డా.మధుకర్‌రావు, డా.శ్రీధర్‌కుమార్, డా.సుధీర్, తరుణ్, రమణబాబు, డా.మధుకర్‌రావు, డా.చీకటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి పేరు చెప్పి ఓట్లు అడిగేది బీజేపీ పార్టీ

-బూటకపు హామీలు ఇచ్చి మాయమాటలు చెప్పేది కాంగ్రెస్

-ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న

-అభివృద్ధి పనులకు భూమి పూజ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

దేవుడి పేరు చెప్పి ఓట్లు అడిగే బీజేపీ పార్టీల నేతలు.. మందిరాల నిర్మాణానికి ముందుకు రావడం లేదని, గతంలో యాభై అయిదేళ్ల పాలించి ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ పార్టీ.. ప్రస్తుతం ప్రజలకు బూటకపు హామీలు ఇచ్చి మాయమాటలు చెప్తోందని ఎమ్మెల్యే జోగురామన మండిపడ్డారు. ఆదిలాబాద్ పట్టణంలోని 33వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కాలనీకి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు డప్పు చప్పుల్ల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వయం సహకార సంఘం కమ్యూనిటీ హాల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి కమ్యూనిటీ హాల్‌ను లాంచ నంగా ప్రారంభించారు. అదేవిధంగా సీసీ రోడ్లు , డ్రైనేజ్ నిర్మాణాలతో పాటు వార్డులోని సవారి బంగ్లా షెడ్‌ను స్థానిక నేతలతో కలిసి ప్రారం భించారు. ఈమేరకు ఏర్పాటు చేసిన కార్య క్రమంలో అతిథులను శాలువా, పుష్ప గుచ్ఛలతో ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ మత సామ రస్యానికి ప్రతీకగా నిలిచే మొహరం పండగను ఘనంగా జరుపు కునేందుకు తగు సౌకర్యాలు కల్పిస్తు న్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్ అలాల్ అజయ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు రోకండ్ల రమేశ్, మైనార్టీ నాయకులు సలీం పాషా, అశోక్, లలిత, మున్సిపల్ కమిషనర్ శైలజ పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబే ద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ కమిటీ సభ్యురాలు గెడం సుమన్ దేవురావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన అంబేద్కర్ మెమో రియల్ అసోసియేషన్ సభ్యులను శాలు వాతో సత్కరించి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని బహూ కరించారు. ఈసందర్భంగా గెడం సుమన్‌బాయి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ హక్కుల సాధనకు బాబా సాహెబ్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. ఆ మహనీయుడి సిద్దాంతాలను ఆచరణలో ఉంచాలన్నారు. బహుజనుల హితం కోసం ఆ మహనీయుడు చేసిన త్యాగం మరువ లేనిద న్నారు. నేటి యువత బాబా సాహెబ్ అంబే ద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసి యేషన్ మండల గౌరవ అధ్యక్షుడు కాంబ్లే మారుతి, అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్, ప్రధాన కార్యదర్శి వాఘ్మారే కాంరాజ్, ఉపాధ్యక్షుడు పవార్ శివాజీ, కోశాధికారి కాంబ్లే సునీల్, కార్యదర్శి వాఘ్మారే సూర్యకాంత్, ఖానాపూర్ నియోజక వర్గ భీం ఆర్మీ అధ్యక్షుడు పరత్వాగ్ దత్త, బీఎస్పీ ఖానాపూర్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు వావల్కర్ శివాజీ, జడ్పీఎస్ఎస్ పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కాంబ్లే బాపురావు, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు కాంబ్లే అతిష్‌కుమార్, మాజీ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి పవార్ రామారావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మోరే దిలీప్, మాజీ ఎంపీటీసీ భవాలే సత్యానంద్, మాజీ ఉప సర్పంచ్ మస్కే రాజవర్ధన్, వార్డు సభ్యులు తికాటే నాగరాజ్, భీం మండల అధ్య క్షులు సూర్యవంశీ ఉత్తం, దళిత సంఘం నాయ కులు పాల్గొన్నారు.



## వన్యప్రాణుల సంరక్షణకు
# కట్టుదిట్టమైన చర్యలు

-నిషేధిత అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకుతరలించాలి

-ముఖ్య సంరక్షణ అధికారి లోకేష్ జైస్వాల్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



జిల్లాలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో వన్యప్రాణుల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ప్రధాన వన్యప్రాణి సంరక్షకుడు లోకేష్ జైస్వాల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జన్నారంలో గల కవ్వాల్ టైగర్ రిజర్వ్, మంచిర్యాల సర్కిల్‌ను సందర్శించి కవ్వాల్ టైగర్ రిజర్వ్ వన్యప్రాణులు, పులుల సంరక్షణ, గ్రామాల ప్రాజెక్ట్ క్షేత్ర సంచాలకులు సి.పి వినోద్ కుమార్‌తో కలిసి ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారులు, అటవీ మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వన్యప్రాణుల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని నిషేధిత అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న గ్రామస్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, జన్నారం, కాగజ్ నగర్, ఆసీఫాబాద్, ఖానాపూర్, ఉట్నూర్ అటవీ మండల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చేయూతనందించిన
# బాల్య స్నేహితులు

- ఉచిత విద్య అందిస్తానన్న విజేత స్కూల్ డైరెక్టర్

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని ఐబి గెస్ట్ హౌజ్ వద్ద 1998-99 టెన్త్‌క్లాస్ బ్యాచ్‌కు చెందిన మిత్రులు అరుణోదయ వెల్ఫేర్ అసోసియేషన్ ఖానాపూర్ ఆధ్వర్యంలో వారి మిత్రుడు కుటుంబానికి సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డి శ్రీనివాస్ భార్య, కూతురు(గడ్డి లక్ష్మి) పేరిట 55 వేల రూపాయలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. అయితే గత రెండు సంవత్సరాల కిందట గడ్డి శ్రీనివాస్ గుండెపోటుతో ఇరాక్ దేశంలో మరణించారు అని, గడ్డి శ్రీనివాస్ కూతురు భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని ఫస్ట్ క్లాస్ నుంచి టెన్త్ క్లాస్ వరకు స్కూల్ ఫీజు లేకుండా పాపకు ఉచితంగా చదివిస్తానని విజేత స్కూల్ డైరెక్టర్లు శ్రీనివాస్ తెలిపారు. ఎంఎం డిఫెన్స్ అకాడమీ నిర్మల్ జిల్లా డైరెక్టర్ అడిదెల రాజేవ్వర్ ఫస్ట్‌క్లాస్ నుంచి టెన్త్ క్లాస్ వరకు పాపకు బుక్స్, పెన్ను, పెన్సిళ్ల సామాగ్రి సదుపాయాలు అందిస్తానని అన్నారు.మునుముందు ఇటువంటి ఎన్నో మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సేవకై అండగా ఉంటుందని అరుణోదయ వెల్ఫేర్ అసోసియేషన్ మిత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిని సంతోష్, మామిడాల సుధాకర్, మదిరె శ్రీనివాస్, మిరియాల శ్రీనివాస్, గంగా ప్రసాద్, లక్ష్మిరాజం, సుమన్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కార్మికుల
# సమస్యలు పరిష్కరించాలి

- ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలి

- సీఐటీయూ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్

ఆదిలాబాద్,ప్రభాతవార్త:




రాష్ట్రంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని ఈనెల 24, 25 తేదీలో సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. హైదరాబాద్‌లో సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశాలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న ఈ సమవేశంలో సీఐటీయూ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా గత 20 రోజుల నుంచి గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి వీరి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, జిల్లా కోశాధికారి సునీత పాల్గొన్నారు.

# ముగ్గురు మట్కా నిందితుల అరెస్ట్

- ఇన్‌చార్జి సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ జె.కృష్ణమూర్తి

-మూడు సెల్‌ఫోన్లు, రూ.4530 నగదు, మట్కా చిట్టీలు స్వాధీనం

-రెండవ పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



సోమవారం ఉదయం స్థానిక ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని తాంసి బస్టాండ్ ఏరియాలో మట్కా ఆడుతున్నారనే జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డికి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇన్‌చార్జి సీసీఎస్ ఇన్స్పెక్టర్ జె. కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సీసీఎస్ బృందం దాడి చేయగా ముగ్గురు నిందితులు మట్కా నిర్వహిస్తుండగా పట్టుబడ్డారని తెలియజేశారు. నిందితుల వివరాలు వసీం అత్తర్, కనక సంతోష్, ఎస్కే జలీల్ ఈ ముగ్గురిని అరెస్ట్ చేసి ఆదిలాబాద్ రెండల పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ అశోక్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు రూ.4530 నగదు, మట్కా చిట్టీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో సీసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా డీఎస్పీ ఎ.గంగారెడ్డి ఆదేశాల మేరకు నిర్మల్ పట్టణంలోని జయశంకర్ విగ్రహం సిగ్నల్స్ వద్ద పట్టణ సీఐ పురుషోత్తం ఆధ్వర్యంలో మంగళవారం ట్రాఫిక్ ఎస్సై దేవెంధర్‌రెడ్డి వాహ నాలను తనిఖీ చేశారు. ఇందులో 57 వాహనాలను తనిఖీ చేయగా, నంబర్‌ప్లేట్ లేనివాహనాలకు నంబర్‌ప్లేట్స్ పెట్టించడం జరిగిందని, వాహనాలకు సంబంధించిన పాత చాలన్‌లను కట్టించడం జరిగిందని ట్రాఫిక్ ఎస్సై దేవెంధర్‌రెడ్డి తెలిపారు. సీఐ పురుషోత్తం వాహనాల యజమానులకు సమావేశం ఏర్పాటుచేసి డీఎస్పీ గంగారెడ్డి సమక్షంలో వారికి అవగాహన కల్పించి మాట్లాడారు. ట్రాఫిక్ నియమాలను ప్రతీ ఒక్క వాహనదారుడు తప్పకుండా పాటించాలన్నారు. వాహనాలను అతివేగంగా నడపకూడదని, ప్రమాదానికి కారణం అతివేగమేనని అన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని అన్నారు. అలాగే లైసెన్సులేని సుమారు 19 మందికి లైసెన్స్ కోసం స్లాట్ బుక్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైతో పాటు ఏఎస్సై వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.